ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి




## పోచమ్మ తల్లికి వెండి ఆభరణాలు అందజేత



**ప్రజాపక్షం/మల్యాల:** జగిత్యాల జిల్లా మల్యాల మండలం ముత్యం పేట గ్రామ దేవత పోచమ్మతల్లికి గ్రామానికీ చెందిన చెట్ పెల్లి మొండయ్య దంపతులు రెండు కిలోల వెండి తో తయారు చేసిన వెండి కిరీటం,వడ్డాణం, తదితర ఆభరణాలతో పాటు చీరె,సారే,గాజులు ఆదివారం అమ్మవారికి విరాళంగా అందజేసీ తమ మొక్కులు చెల్లించుకున్నారు.ఈ కార్య క్రమం లో మొండ య్య కుటుంబ సభ్యులు ,గ్రామా భి వృద్ధి కమిటీ సభ్యులు,మాజీ ఎంపిపి ఆదిరెడ్డి,లింగా రెడ్డి ,మల్లయ్య,తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రైసింగ్ 2047 సమష్టిగా సాధించాలి



కలెక్టర్ కుమార్ దీపక్

**ప్రజాపక్షం / బెల్లంపల్లి :** తెలంగాణ రైసింగ్ 2047 లక్ష్యాన్ని రాష్ట్ర యువత సమిష్టిగా సాధించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. ఆదివారం జిల్లా లోని బెల్లంపల్లి మండల కేంద్రంలో గల ఎఎంసి మైదానంలో సింగరేణి సంస్థ మందమర్రి ఏరియా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళా కార్యక్ర మానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ తెలంగాణ రైసింగ్ 2047 కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర అభి వృద్ధి చేసి దేశంలో నంబర్ 1 స్థానంలో నిలిపేందుకు యువత కలిసి రావాల న్నారు. ప్రభుత్వం యువతకు ఉపాధి, ఉద్యోగ అవకా శాలు కల్పించేందుకు అడ్వాన్సుడ్ టెక్నాలజీ సెంటర్లను ఏర్పాటు చేసి అధునాతన సాంకేతిక వృత్తి విద్య కోర్సు లను అందిస్తుందని తెలిపారు. స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ల ద్వారా నైపుణ్య శిక్షణ అందిస్తున్నందున, నిరుద్యోగ యువత ఈ అవకాశాలను సద్విని యోగం చేసుకొని ఉద్యోగాలు పొందా లని కోరారు. ప్రభుత్వం అందిస్తున్న వృత్తి విద్య కోర్సుల ద్వారా స్వయం ఉపాధి పొందేందుకు ప్రోత్సహించడం జరు గుతుందన్నారు. ప్రైవేట్ సంస్థలలో ఉపాధి అవకాశాలు కల్పిస్తూ జాబ్ మేళాలు నిర్వ హించి నిరుద్యోగ యువతకు ఉపాధి మార్గా లను చూపుతుందని తెలిపారు. యువత రాష్ట్ర అభివృద్ధిలో తమ వంతు బాధ్యత నిర్వర్తించాలని కోరారు. అనంతరం జాబ్ మేళా కార్యక్రమంలో ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిసిపి ఎ.భాస్కర్, బెల్లం పల్లి సబ్ కలెక్టర్ మనోజ్, బెల్లంపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం వినోద్, సింగరేణి సంస్థ డైరెక్టర్ (పిపి) కె. వెంకటేశ్వర్లు, మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ రాధాకృష్ణ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## ప్రజలు మెచ్చేలా కాంగ్రెస్ ప్రభుత్వ పాలన

**ప్రజాపక్షం/ధర్మపురి:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అవినీతి రహితంగా,ప్రజలు మెచ్చేలా పాలననందిస్తూంటే ఓర్వలేని బీఆ ర్ఎస్ నాయకులు అక్కసుతో ఆరోపణలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని,తమ ప్రియతమ నేత మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ పై తప్పుగా మాట్లాడితే ఊరుకునేది లేదని ధర్మపురి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ధర్మపురి, గొల్లపల్లి, వెల్గటూరు, బుగ్గారం మండలాల అధ్యక్షులు ఎస్.దినేష్,నిశాంత్ రెడ్డి,శైలేందర్ రెడ్డి,సుభాష్ లు హెచ్చరిం చారు. ధర్మపురి ఎమ్మెల్యే క్యాంపు కార్యాల యంలో ఆదివారం పాత్రికేయుల సమావే శంలో వారు మాట్లాడుతూ.. బీఆర్ఎస్ మాజీమంత్రి హరీష్ రావు ఇటీవల రాష్ట్ర క్యాబినెట్ ను ఉద్దేశించి దండుపాళ్యం సిని మాతో పోలుస్తూ మాట్లాడటాన్ని తీవ్రంగా ఖండించారు. దీనికి ప్రతిగా తమ ప్రియతమ నేత మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ సిద్ది పేట కు వెళ్లి చర్చకు సిద్ధమని మీడియా ముఖంగా ప్రకటించినా బీఆర్ఎస్ నేతలు స్పందించకుండా తోకముడిచారని అన్నారు. అనంతరం మాజీమంత్రి కొప్పుల ఈశ్వర్,మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకి షన్ మీడియా ముందుకు వచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం పై తీవ్రమైన అవాస్తవాలు మాట్లా డటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని చెప్పారు. వేల కోట్ల కాళేశ్వరం ప్రాజెక్టు కుంభకోణం తోపాటు కరప్షన్ కు కేరాఫ్ అడ్రస్ ఐన బీఆర్ఎస్ పార్టీ నాయకులు అవి నీతి పై మాట్లాడే నైతికత ఆనాడే కోల్పోయా రని అన్నారు.బీఆర్ఎస్ హయాంలో ఎంత అవినీతి జరిగిందో ప్రజలందరూ గుర్తించే కర్రుకాల్చి వాత పెట్టి గద్దె దించారని అయినా ఇంకా బుద్దిరాలేదని పేర్కొన్నారు. కొప్పుల మంత్రిగా వుండి ధర్మపురి నియోజ కవర్గానికి ఏం అభివృద్ధి చేసాడో చెప్పాలని సవాలు విసిరారు. అధికారం కోల్పోయిన బాధలో కొప్పుల ఈశ్వర్ ఏం మాట్లాడుతు న్నారో తనకే అర్థం కావడం లేదన్నారు. ఈ సమావేశంలో ధర్మపురి దేవస్థానం అధ్య క్షులు జక్కు రవీందర్, రాజేశ్,నాయకులు చిలుముల లక్ష్మ ణ్, ప్రసాద్, స్తంభంకాడి లక్ష్మ ణ్, బొల్లారపు పోచయ్య, తదితరులు పాల్గొన్నారు.



# అకాల వర్షానికి నేలకూలిన వరి



వివరాలు మొయిన్‌లో

## లైసెన్స్‌డ్ సర్వేయర్ స్పెల్ 2 పరీక్షలు ప్రశాంతం: కలెక్టర్



వివరాలు మొయిన్‌లో

# ఫండస్ పాఠశాలపై చర్యలు తీసుకోవాలి

**ప్రజాపక్షం/కరీంనగర్‌సిటీ:** ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా సెలవురోజు పాఠశాల నడుపుతున్న కరీంనగర్ పట్టణంలోని ఫండస్ స్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో స్కూల్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గజ్జెల శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న ఫండస్ పాఠశాల యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. కచ్చితంగా రావాలని, లేకపోతే విద్యార్థులకు ఫైన్ వేస్తామని బెదిరిస్తున్నారని తెలిపారు. గతంలోనూ ప్రభుత్వ సెలవుల రోజున పాఠశాల నడిపిన సంధర్భాలున్నాయన్నారు. జిల్లాలోని విద్యాశాఖ అధికారులు పర్యవేక్షణ లేకపోవడంతో ప్రైవేట్ పాఠశాలల్లో ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తున్న పరిస్థితి ఉందన్నారు. విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురై ఆత్మహత్య చేసుకుంటున్న పరిస్థితి రాష్ట్రవ్యాప్తంగా కనబడుతుందన్నారు. ర్యాంకుల కోసం, మార్కుల కోసం విద్యార్థులను ఆదివారం ప్రైవేట్ పాఠశాల నడుపుతున్నారని, తక్షణమే వారిపై తగిన చర్యలు తీసుకోవాలని, జిల్లా వ్యాప్తంగా విద్యాశాఖ అధికారి పర్యవేక్షణ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కాంపెల్లి అరవింద్, జిల్లా ఉపాధ్యక్షులు వినయ్‌సాగర్, జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్, జిల్లా కమిటీ సభ్యులు రాకేష్, సందేశ్, నాయకులు సన్నీత్, రఘు, రాకేష్, సాయి తదితరులున్నారు.




## పేద బిసి విధ్యార్థులకు ఇంటర్ అడ్మిషన్లు ఉచితంగా ఇవ్వాలి

**ప్రజాపక్షం/కరీంనగర్‌సిటీ:** కార్పొరేట్ స్థాయి జూనియర్ కళాశాలలో ప్రభుత్వం నిర్ణయించిన ట్యూషన్ ఫీజులకే పేద బిసి విధ్యార్థులకు 25 శాతం అడ్మిషన్ ఇవ్వాలని బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేశిపెద్ది శ్రీధర్‌రాజు కోరారు. 2026 27 విద్యాసంవత్సరం సంబంధించిన అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభమైందని, ఈ తరుణంలో దారిద్రరేఖకు దిగువన ఉన్న బిసి విధ్యార్థులకు ప్రభుత్వం నిర్ణయించిన ట్యూషన్ ఫీజులకే అడ్మిషన్లు ఇవ్వాలన్నారు. కార్పోరేట్ స్థాయి జూనియర్ కళాశాలలు ప్రభుత్వం నిర్ణయించిన ఫీజుల కన్నా ఎక్కువ ఫీజులు విధ్యార్థుల దగ్గర నుంచి వసూలు చేస్తున్నారని పేర్కొన్నారు. ఇటీవల కాలంలో కార్పోరేట్ కళాశాలలు అడ్మిషన్ టెస్ట్‌ల పేరిట విధ్యార్థులకు ఫీజుల్లో రాయితీ ఇస్తామని ప్రకటించవారని, అదే విధంగా పేద బిసి విధ్యార్థులకు 25 శాతం సీట్లను రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన ట్యూషన్ ఫీజులకు మాత్రమే అడ్మిషన్ ఇవ్వాలని కోరారు.

## చికిత్స పొందుతూ మహిళా మృతి

**ప్రజాపక్షం/గొల్లపల్లి:** ఈనెల 25 న గడ్డి మందు తాగి ఆత్మహత్యకు యత్నించిన జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని చిల్వా కోడూర్ గ్రామానికి చెందిన ఎల్లందుల రాజేశ్వరి (50)చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్సై కృష్ణ సాగర్ రెడ్డి తెలిపారు .మృతురాలు తన భర్త అయినా ఎల్లందుల సత్తయ్య ను మద్యం తాగొద్దని అన్నందున వారి ఇరువురి మధ్య వాగ్వాదం జరగగా శనివారం రోజున మధ్యాహ్నం రెండు గంటల సమయంలో ఇంటిలో ఉన్న గడ్డి మందు తాగగా వెంటనే గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందింది. మృతురాలి కుమారుడు ఎల్లందుల రమేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు.

## నేడు విద్యుత్ అంతరాయం

**ప్రజాపక్షం/మల్యాల:** జగిత్యాల జిల్లా మల్యాల మండలం తక్కళ్ళపెల్లి సబ్ స్టేషన్‌లో 5 ఎంవిఏ అదనపు పవర్ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటుకు సోమవారం పనులు జరుగుతున్నందున విద్యుత్ సరఫరా ఉదయం 10:00గంటల నుండి మ ధ్యాహ్నం 02:00 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయనున్నట్లు మల్యాల విద్యుత్ శాఖ ఏ ఈ దయానంద్ ఒక ప్రకటనలో తెలిపారు. దీని వలన తక్కళ్లపెల్లి సబ్ స్టేషన్ పరిధిలో తక్కళ్లపెల్లి, మ్యాడంపల్లి, మానాల గ్రామాల వినియోగదారులకు వ్యవసాయబావులకు విద్యుత్ అంతరా యం ఏర్పడుతుందని ఏఈ వివరించారు. ఈ విద్యుత్ అంతరాయానికి వినియోగదారులు రైతులు సహకరించాలని ఏ ఈ కోరారు.

## 1న చలో హైదరాబాద్

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** సుప్రీంకోర్టు జస్టిస్ బి.ఆర్ గవాయి పై జరిగిన పాశవిక దాడిని నిరసిస్తూ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో దళితుల ఆత్మగౌరవ మహా ర్యాలీ ద్వారా దళితుల ఆత్మ గౌరవాన్ని ప్రపంచానికి చాటపోతున్నామని,మాదిగ, దళిత విద్యార్థులు లక్షలాదిగా తరలిరావాలని ఎం ఎస్ ఎస్ పెద్దపల్లి జిల్లా కన్వీనర్ గుర్ల రాకేష్ మాదిగ, రాయపాక సునీల్ వర్మ పిలుపునిచ్చారు. గోదావరిఖని ఎస్సి హాస్టల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ దాడి చేసిన వ్యక్తిపై ఇప్పటివరకు ఎలాంటి కేసు నమోదు చేయకపోవడం, సుమోటో కేసుగా తీసుకోకపోవడం అంటే దళితులపై జరిగే దాడులను ఆమోదించడమేనని,ఆత్మగౌరవానికి మించింది ఏది లేదు అగ్రకుల అహంకారంతో కుట్రపూరితంగా దళితులపై జరుగుతున్న ఇలాంటి దాడులపై దళితుల నిరసనను ప్రజాస్వామ్యబద్ధంగా, శాంతియుతంగా తెలియజేయాలని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఈశ్వర్, బన్నీ, రాజేష్, రాజ్ కుమార్ అరవింద్ కౌశిక్, రిత్విక్, అనిల్ ,ఆశిష్ ,అభిరామ్,సురేష్,సందీప్, ప్రణయ్ కుమార్ ,విద్యార్థులు పాల్గొన్నారు.




## నిరుపేద విద్యార్థికి ల్యాప్ టాప్ అందజేత

**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని హరిపురం గ్రామానికి చెందిన నిరుపేద రైతు కూలి తాడూరి సంపత్ సుమలత కుమార్తె సంకీర్తన డిగ్రీ మూడో సంవత్సరం చదువుతున్నది.అయితే ఆమె నిరుపేద కుటుంబానికి చెందిన రైతుకూలి కుమార్తె కావడంతో ఉన్నత చదువుల కోసం ల్యాప్ టాప్ అవసరం ఉండడంతో డబ్బులు లేకపోవడం దాతలకోసం ఎదురు చూస్తుండగా ముత్తారం మండలంలోని అడవిశ్రీరాంపూర్ గ్రామ మాజీ సర్పంచ్ బల్ల రాధ చంద్రమౌళి ల కుమారుడు ఎన్.ఆర్.ఐ బల్ల రునీల్ కుమార్ పటేల్ స్పందించి విద్యార్థి అవసరమైన ల్యాప్ టాప్ ను అడవిశ్రీరాంపూర్ బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు నిమ్మతి రమేష్,మాజీ బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు ఒడ్నాల రవి తో కలసి విద్యార్థికి అందించారు.ఈ సందర్భంగా విద్యార్థిని మాట్లాడుతూ ఉన్నత చదువులకు అవసరమైన ల్యాప్ టాప్ అందించిన రునీల్ కుమార్ పటేల్ కు కుటుంబ సభ్యులు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మెంగాని తిరుపతి,రామంచ ఓదెలు,నర్ర తిరుపతి,ఎజ్జ తిరుపతి,రామంచ సంపత్,రాజు,తాడూరి కిషన్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి ఆదివారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్మరణం

**ప్రజాపక్షం/గొల్లపల్లి :** డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ భారత రాజ్యాంగంలో కల్పించిన హక్కులను అవగాహన చేసుకుని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని మాజీ వైస్ ఎంపీపీ ఆవుల సత్యం అన్నారు.ఆదివారం జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రం లో ఆవుల సత్యం మాజీ వైస్ ఎంపీపీ ఆధ్వర్యంలో ప్రతి ఆదివారం అంబేద్కర్ నామస్మరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ కవి రచయిత గాయకులు.చెన్నాడి రమణారావు పాల్గొని మండలంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళ్లు అర్పించి మహానుభావుని సేవలను స్మారించారు .ఈ సందర్భంగా ఆవుల సత్యం మాట్లాడుతూ అంబేద్కర్ దేశానికి అందించిన అమూల్యమైన సేవలు, సమానత్వం, న్యాయం సామాజిక సంస్కరణలో వారి ఆలోచనలు,ఆశయాలను, ఆదర్శల ద్వారా భవిష్యత్ తరాలు స్ఫూర్తి పొందటంతో పాటు స్మరించుకోవాలని కార్యక్రమం ప్రతి ఆదివారం నిర్వహిస్తామని ఆవుల సత్యం తెలిపారు.అంబేద్కర్ కీర్తిని ప్రతి భారత పౌరుడు స్మరించుకోవాలని మండల కేంద్రంలోను ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథి ప్రముఖ కవి రచయిత,గాయకులు, శ్రీ,చెన్నాడి రమణారావు విచ్చేసి వారు మాట్లాడుతూ దేశానికి అంబేద్కర్ ఒక దిక్సూచి అని కొనియాడారు. తమ మత విశ్వాసల కొలది దేవాలయాలకు, ప్రార్థన మందిరాలకు వెళ్తారు.అలానే అంబేద్కర్ స్మరణ ఈ కార్యక్రమం నిర్వహించుకోవడానికి అంబేద్కర్ పొందుపరిచిన భావప్రకటన హక్కు ద్వారా సాధ్యమైందన్నారు. మహనీయుడు ఏ ఒక్క కులానికో,మతానికో, ప్రాంతానికో పరిమితమైన వారు కాదని అంబేద్కర్ అందరివాడని అన్నారు. బహుజనులు అంబేద్కర్ ఒక కులానికి పరిమితమైనట్లు అలా భావాజాల నుంచి తీసేయాలని అంబేద్కర్ అందరు స్మరించాలని తెలిపారు.హాజరైన బహుజనులందరికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమలో కొండ్రా తిరుపతి అధ్యాపకులు హన్మాండ్ల, కచ్చు కొమురయ్య,అడ్వొకెట్ చిర్ర దిలీప్, తిరుపతి, చెవులమద్ది సంతోష్,నర్సయ్య, నరేష్, ఎరవేణి కన్ను,రాజలింగు, గంగయ్య,గంగాధర మధుసూదన్, జైరిపోతుల అనిల్, కొండ రామచంద్రం గౌడ్,అంబేద్కర్ వాదులు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

## అలరించిన శ్రీనివాసుల సమ్మేళనం

**ప్రజాపక్షం/కొత్తపల్లి:** కొత్తపల్లి మండలం మల్కాపూర్ శివారులోని ఓ ప్రైవేట్ ఫంక్షన్‌హాలులో శ్రీనివాసుల సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సమ్మేళనంలో శ్రీనివాసుడి గొప్పతనం గురించి చిలుకూరు బాలాజీ టెంపుల్ పూజారి సురేష్ ఆత్మారాం మహారాజ్ వివరించారు. సుమారు 2 వేల మంది శ్రీనివాస్ పేరుగల వ్యక్తులు ఒకే వేదికపై నిలవడం అరుదు అని గుర్తించిన వండర్ బుక్ రికార్డ్స్ వారు గుర్తించి శ్రీనివాసుల సేవా సమితి ఫౌండర్ పూట్కూరి శ్రీనివాస్‌రెడ్డికి అవార్డును అందజేశారు. సమ్మేళనంలో భాగంగా 250 మంది శ్రీనివాసులు తలసేమియా వ్యాధిగ్రస్తుల నిమిత్తం రక్తదానం చేశారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన గీకురు రవీందర్

**ప్రజాపక్షం/చిగురుమామిడి:** చిగురుమామిడి మండల కేంద్రంలో కాంగ్రెస్ కార్యకర్త కక్కెర్ల సంపత్ తండ్రి కక్కెర్ల చంద్రయ్య అనారోగ్యంతో గత వారం రోజుల క్రితం మరణించాడు. ఆదివారం మాజీ జడ్పీ ఫ్లోర్ గీకురు రవీందర్ మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతుడు కక్కెర్ల చంద్రయ్య గ్రామంలో మంచి పేరు ప్రఖ్యాతలుండి, గౌడ సంఘం కుల పెద్దగా కులానికి విశేష సేవలందించారని గుర్తు చేశారు. కార్యక్రమంలో సింగిల్ డైరెక్టర్ తాళ్లపెల్లి తిరుపతి, బుర్ర శ్రీనివాస్ గౌడ్, తాళ్లపల్లి భాస్కర్, సుదగోని వీరస్వామి, దేశిని ప్రసాద్, అనగోని రమేష్, జాగిరి పూదరి రాములు, తాళ్లపల్లి చిన్న చంద్రయ్య, రవికుమార్ తదితరులున్నారు.

## వికలాంగుల కాలనీకి మౌలిక సదుపాయాలు కల్పించాలి

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** వికలాంగుల కాలనీకి కనీస సౌకర్యాలు కల్పించాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రాపర్తి సోమయ్య అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని గుడిసెల కాలనీలో సీపీఎం గుడిసెల శాఖ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. అంతర్గత రోడ్ల నిర్మాణం చేయాలని, నీటి సౌకర్యం, అంతర్గత రోడ్లు, అనేక సంవత్సరాలుగా వికలాంగులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని వారి సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కమిటి సభ్యులు కాట సుధాకర్, శాఖ కార్యదర్శి రేణుక, కొమురయ్య, కమిటీ సభ్యులు ముత్యాల కోమల, రజిత, స్వామి, లక్ష్మి నారాయణ, అనిత, రహిత, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**ప్రజాపక్షం/జనగామ:** పట్టణంలోని ప్రెస్టన్ స్కూల్‌లో 1999 2000 బ్యాచ్ ఎస్ఎస్‌సీ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం పట్టణంలోని కెమిస్ట్ భవన్‌లో కేక్ కట్‌చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు స్కూల్‌ని సందర్శించి తమ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుని ఎంతో సంతోషించారు. ఆనాటి గురువులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. తాము చదువుకున్న పాఠశాలకు, ఉపాధ్యాయులకు తమవంతుగా సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

## రాజకీయ లబ్ధి కోసం బిఆర్ఎస్ డ్రామాలాడుతోంది

**ప్రజాపక్షం/మల్లాపూర్ :** రాజకీయ లబ్ధి కోసం బిఆర్ఎస్ నాయకులు ప్రతి చిన్న విషయాన్ని భూతద్దంలో చూపి రైతులను తప్పుదోవ పట్టించేలా డ్రామాలాడుతున్నారని కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ఏలాల జలపతి రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ వ్యవసాయ మార్కెట్ యార్డులో పోసిన మొక్కజొన్న ధాన్యాన్ని పరిశీలించి ధాన్యం కొనుగోలు చేయకపోవడంతోనే తడిచి మొలకెత్తయంటూ ప్రభుత్వం పై నిందలు మోపడం సరైంది కాదని, పరిశీలించిన వారిలో అంతా బిఆర్ఎస్ నాయకులు తప్ప ఏ ఒక్క రైతు కూడా లేరని అధికారం కోల్పోయిన తర్వాత బిఆర్ఎస్ నాయకులు అవివేకంగా మాట్లాడుతూ రైతులను తప్పుదోవ పట్టించేలా వ్యవహరిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి, నల్ల రాజన్న, బాపురెడ్డి, సురేష్ ,నర్సయ్య, తదితరులున్నారు.

# యువత చెడు అలవాట్లకు దూరంగా ఉంటేనే మేలు

## అంబేద్కర్ చౌరస్తా వద్ద ట్రాఫిక్ జామ్‌పై డిఎస్‌పి పర్యవేక్షణ



**ప్రజాపక్షం/కాగజ్‌నగర్**: శాంతిభద్రతల పరిరక్షణ లక్ష్యంగా కాగజ్ నగర్ పట్టణంలోని సంజీవయ్య కాలనీలో ఆదివారం కార్డెన్ సర్చ్ నిర్వహించారు. జిల్లా ఎస్‌పి కాంతిలాల్ పాటిల్ ఆదేశాల మేరకు కాగజ్ నగర్ డిఎస్‌పి వహీదుద్దిన్ పర్యవేక్షణలో, టౌన్ సిఐ ప్రేమ్ కుమార్ ఆధ్వర్యంలో పట్టణంలో తనిఖీలు చేపట్టి సరైన పత్రాలు లేని 55 ద్విచక్ర వాహనాలను పోలీసులు సీజ్ చేశారు. ఈ సందర్భంగా డిఎస్‌పి వహీదుద్దిన్ మాట్లాడుతూ ప్రజలు సైబర్ మోసాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. గంజాయి, ఇతర మత్తు పదార్థాల నివారణకు అందరూ సహకరించాలని, యువత చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ చదువు, క్రీడల్లో రాణించాలని కోరారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. గ్రామాల్లో అనుమానాస్పదంగా ఎవరైనా కనిపిస్తే డయల్ 100కు లేదా పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఐలు లక్ష్మణ్, కళ్యాణ్, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

### ట్రాఫిక్ అంతరాయంపై పర్యవేక్షణ

పట్టణంలోని అంబేడ్కర్ చౌరస్తా సమీపంలో చిరు వ్యాపారులు రోడ్డుపై దుకాణాలు ఏర్పాటు చేయడం వలన ట్రాఫిక్ అంతరాయం ఏర్పడుతోందని పలువురు డిఎస్‌పి, సిఐ దృష్టికి తీసుకెళ్లారు.అధికారులు ఆ ప్రాంతాన్ని పర్యవేక్షించారు. దుకాణాలనుతొలగించాలని,ట్రాఫిక్‌కుఅంతరాయం కలగకుండా చూడాలని వ్యాపారులకు సూచించారు.

## ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు



**ప్రజాపక్షం/భీమ్‌గల్ :** లింబాద్రిగుట్ట జాతర సందర్భంగా పెద్ద ఎత్తున భక్తులు పాల్గొనే అవకాశమున్నందున భద్రతాపరంగా వాహనాల రాకపోకల సౌకర్యార్థం ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టబోతున్నాయి. గత సంవత్సరం భక్తులు ఒకే మార్గం ద్వారా లింబాద్రి గుట్టకు వెళ్లటంతో రద్దీ ఏర్పడి కొంత అసౌకర్యం కలిగిన విషయం గుర్తుంచుకుని ఈసారి పోలీస్‌శాఖ ఒకే దిశగా వాహన రాకపోకలు అమలు చేయాలని నిర్ణయించింది. భీమ్‌గల్, పురాణీపేట్, లింబాద్రిగుట్ట వరకు మళ్లీ తిరుగు లింబాద్రి గుట్ట, పల్లికొండ, లింగాపూర్, సిద్ధపల్లె భీమ్‌గల్, భారీ వాహనాల నిష్క్రమణ కోసం పల్లికొండ, పిప్రి, ముచ్కూర్, బెజ్జొరా, భీమ్‌గల్ మీదుగా వెళ్లలాలన్నారు. పోలీసుశాఖ తరపున భక్తులు ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ పోలీసు సిబ్బందికి సహకరించి జాతరను విజయవంతంగా నిర్వహించేందుకు సహాయపడాల్సిందిగా ప్రార్థించబడుతుంది. భక్తుల సౌకర్యం, భద్రత, నిరంతర రాకపోకల కోసం ప్రతిఒక్కరూ సహఖరించాలని కోరారు.

## జ్యుడీషియల్ రిమాండ్‌కు వ్యక్తి తరలింపు

**ప్రజాపక్షం/పిట్లం :** పిట్లం మండలంలోని గౌరారంతాండా గ్రామానికి చెందిన కెతావత్ వామన్‌రావ్ అనే వ్యక్తిని ఆదివారం జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించడం జరిగిందని బాన్సువాడ రూరల్ సీఐ తిరుపతయ్య పేర్కొన్నారు. సీఐ తెలిపిన కథనం ప్రకారం గౌరారంతాండాకు చెందిన కేతావత్ వామన్‌రావు తన తండ్రి దశరథ్ గత కొంత కాలం నుండి అనారోగ్యం సమస్యతో మంచానికే పరిమతం కావడంతో అతనికి సపర్యలు చేస్తూ ఇంటిపనులు చేస్తూ ఉండేవాడని, తనకు ఈ సేవలు భారం కావడంతో ఈనెల 24వ తేదీనా సాయంత్రం తన తండ్రికి కల్లులో ఏదో గుర్తు తెలియని పురుగుల మందు కలిపి తాగించి హత మార్చాడని మృతుని చిన్న కుమారుడు కేతావత్ శ్రీకాంత్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసును దర్యాప్తు చేపట్టి నిందితుడు కేతావత్ వామన్‌ను జ్యూడిషియల్ రిమాండ్‌కు పంపినట్లు బాన్సువాడ రూరల్ సిఐ పేర్కొన్నారు.

## ఒక గేటు ద్వారా కొనసాగుతున్న నీటి విడుదల



**ప్రజాపక్షం/నిజాంసాగర్:** నిజాంసాగర్ ప్రాజెక్టు ఒక గేటు ద్వారా ఎగువ ప్రాంతం నుండి వస్తున్న వరద నీటిని మాంజీరాలోకి వదలిపెడుతున్నట్లు ప్రాజెక్టు ఏఈ ఆదివారం సాయంత్రం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. నిజాంసాగర్‌లోకి ఎగువ ప్రాంతం నుండి 3548 క్యూసెక్కుల వరదనీరు వస్తుండగా అదే మోతాదులో 3548 క్యూసెక్కుల నీరు ప్రాజెక్టు 5వ నెంబర్ గేటు ద్వారా మాంజీరాలోకి వదులుతున్నట్లు చెప్పారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 1405.00 అడుగులు, 17.802 టీఎంసీలకు గాను పూర్తిస్థాయి నీటిని నిల్వ ఉంచుతూ ఎగువ ప్రాంతం నుండి వస్తున్న నీటిని దిగువకు విడుదల చేస్తున్నట్లు పేర్కొన్నారు. వరదనీటి ప్రవాహం కొనసాగుతున్న నేపథ్యంలో పశువుల కాపర్లు, రైతులు ఎవరూ వరద ప్రవాహంలోకి దిగరాదని వారు సూచించారు.

## కాంట్రాక్టు కార్మికులకు హైపవర్ వేతనాలివ్వాలి : బిఎంఎస్




**ప్రజాపక్షం / నస్పూర్ :** సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు కోల్ ఇండియా తరహాలో హైపవర్ కమిటీ వేతనాలు అమలు చేయాలని సింగరేణి కోల్ మైన్స్ కాంట్రాక్ట్ మజ్దూర్ సంఘ్ (బిఎంఎస్) నాయకులు యాదగిరి సత్తయ్య డిమాండ్ చేశారు. శ్రీరాంపూర్ ఏరియా యూనియన్ ఆధ్వర్యంలో కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నిర్వహించిన సమావేశంలో నూతన కమిటీ ఎన్నికలు జరిగాయి. ఈ సందర్భంగా కొత్త కమిటీని ప్రకటించిన అనంతరం యాదగిరి సత్తయ్య మాట్లాడారు. సింగరేణి ఉత్పత్తి లక్ష్యాలు సాధించడంలో కాంట్రాక్ట్ కార్మికులు కీలకంగా ఉన్నారని, సంస్థ టర్నోవర్‌లో 70 శాతం వాటా వారిదేనని గుర్తు చేశారు.ఈ నేపథ్యంలో కాంట్రాక్ట్ కార్మికులను లాభాల భాగస్వాములుగా గుర్తించాలని, కోల్ ఇండియా మాదిరిగా 1965 బోనస్ చట్టం ప్రకారం దీపావళి బోనస్ కూడా చెల్లించడానికి చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. బిఎంఎస్ డిమాండ్ మేరకు ఇప్పటికే రూ.5500 చెల్లించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎబికెఎంఎస్ జాతీయ కార్యవర్గ సభ్యుడు మండ మాకాంత్ పర్యవేక్షకులుగా హాజరయ్యారు.

సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ బిఎంఎస్ శ్రీరాంపూర్ ఏరియా ఉపాధ్యక్షుడు నాతాడి శ్రీధర్ రెడ్డి అధ్యక్షత వహించారు. శ్రీరాంపూర్ ఏరియా నూతన కమిటీ ఉపాధ్యక్షులుగా నీరటి సురేష్, కార్యదర్శిగా కలవైన స్వామి, జాయింట్ సెక్రటరీలుగా మర్కారి క్రాంతి కుమార్, కాంపెల్లి రమేష్, బి. సత్యనారాయణ, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా నామిని వెంకటేష్, మానుగు విజయ్, రమేష్, కోశాధికారిగా ఇందూరి నరేష్‌లు ఎన్నికయ్యారు. ఈ సమావేశంలో కేంద్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ఐలవేణి శ్రీనివాస్, ఏరియా కార్యదర్శి రాగం రాజేందర్, బొంపల్లి రమేష్, రాజారాం కిరణ్, కటుకూరి సతీష్, జల్లా తిరుపతి, కోమ్మ బాపు, మహేందర్, బుర్ర అరుణ్ గౌడ్, బోడకుంట శ్రీధర్, రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గుప్తనిధుల తవ్వకాలు.. 8 మందికి రిమాండ్



**ప్రజాపక్షం / సిర్పూర్ టి : గుప్తనిధుల** కోసం అటవీ ప్రాంతంలో అక్రమంగా తవ్వకాలు జరిపిన 8 మందిని పోలీసులు రిమాండ్‌కు తరలించడం జరిగిందని, అనుమతి లేకుండా అటవీ ప్రాంతంలోకి ప్రవేశించడం, తవ్వకాలు జరపడం, జంతువుల ఆవాసాలను ధ్వంసం చేయడం వంటి నిబంధనలను ఉల్లంఘించినందుకు వారిపై కేసు నమోదు చేసినట్లు ఇన్‌చార్జ్ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా కేసుకు సంబంధించిన వివరాలను ఆదివారం ఆయన వెల్లడించారు. సిర్పూర్ (టి) మండలం హీరాపూర్ గ్రామానికి చెందిన నన్న రాజేష్ (రాజు) గతంలో జైలు శిక్ష అనుభవించాడు. జైల్లో కోటాల మండలం గుండాయిపేటకు చెందిన రామ్టెంకి రాహుల్‌తో రాజేష్‌కు పరిచయం ఏర్పడింది. విడుదలైన అనంతరం అటవీప్రాంతంలో గుప్త నిధులు ఉన్నాయని, వాటిని చూపిస్తానని రాజేష్ రాహుల్‌కు చెప్పాడు. లక్ష్మీపూర్ శివారు అటవీ ప్రాంతంలో తవ్వకాలు చేసి, రాళ్లపై బంగారం రంగు పెయింట్ వేసి, ఫోటోలు, వీడియోలు తీసి రాహుల్‌కు పంపించాడు. అవి నిజమని నమ్మిన రాహుల్ ఈ నెల 20న తన స్నేహితులైన పాల్ రవి, దుర్గం మారుతి, గొంగ్లే కిషోర్, చల్లూర్కార్ సాజన్, రామ్టెంకి సునీల్ (గుండాయిపేట), దుర్గం రాజారాం (కనికి గ్రామం)లతో కలిసి అటవీ ప్రాంతానికి వెళ్లి తవ్వకాలు మొదలుపెట్టారని తెలిపారు. అటవీ అధికారులు వారిని అదుపులోకి తీసుకోవడం జరిగిందని, తదనంతరం నిందితులను మెజిస్ట్రేట్ ఎదుట హాజరుపర్చగా, 13 రోజుల రిమాండ్ విధించారని అన్నారు. ఈ కేసు దర్యాప్తులో డిఆర్‌ఒ శశిధర్ బాబు, బీట్ ఆఫీసర్లు హబీబా, రవీనా, నరేష్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## 50మంది రోగులకు సలహాలు

**ప్రజాపక్షం/రామగిరి:** సెంటనరీకాలనిలో ప్రకృతి వైద్య నిపుణురాలు డాక్టర్ శరణ్య ఆధ్వర్యంలో, నొప్పి నిర్వహణ నిపుణులు డాక్టర్ శ్రీనివాస్ సారథ్యంలో, లయన్స్‌క్లబ్ ఆఫ్‌సహకారంతో ఉచిత న్యాచురోపతి ఆయుర్వేద వైద్య శిబిరం ఏర్పాటు చేయగా సుమారు 50 మంది రోగులకు ఉచితంగా వైద్య సలహాలు, చికిత్సలు ఆయుర్వేద మందులు వివిధ రకాల నడుం నొప్పులు, మోకాలి నొప్పులు, మైగ్రేన్, సైనస్, చర్మ వ్యాధులు, డయాబెటిస్, రక్తపోటు వంటి సమస్యలపై ప్రత్యేక న్యాచురోపతి పద్ధతుల్లో అందించారు డాక్టర్ శరణ్య,డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రకృతి వైద్యం అనేది కేవలం చికిత్స పద్ధతి మాత్రమే కాదు, అది ఒక జీవన శైలి మన శరీరంలోని స్వీయ నయం చేసుకునే శక్తిని పెంపొందించడమే న్యాచురోపతి లక్ష్యం. క్రమం తప్పకుండా సహజ ఆహారం, యోగా, ధ్యానం,సూర్యస్నానం వంటి పద్ధతులను అనుసరించడం ద్వారా అనేక దీర్ఘకాలిక వ్యాధులను నివారించవచ్చు అని వివరించారు.లయన్ క్లబ్ డైరెక్టర్ మాజీ జెడ్పిటిసి గంట వెంకట రమణారెడ్డి, టీవీ సురేష్‌బాబు, చక్రవర్తి, పుదరిరాజు,సారిక,రమ్య, అజయ్,తదితరులు పాల్గొన్నారు.

# నిరాశతో జాబ్‌మేళా నుండి యువత నిష్క్రమణ

## ఎంఎల్‌ఎ ప్రసంగం మధ్యలోనే వదిలి వెళ్లిన నిరుద్యోగులు



**ప్రజాపక్షం/ బెల్లంపల్లి :** బెల్లంపల్లిలో నిర్వహించిన జాబ్ మేళాలో నిరుద్యోగుల నుంచి తీవ్ర నిరాశ వ్యక్తమైంది. ఉద్యోగ అవకాశాల కల్పన పేరుతో ఆర్భాటంగా ప్రచారం నిర్వహించినప్పటికీ, ఇంటర్వ్యూలు సక్రమంగా జరగకపోవడం, ప్రాథమిక వసతులు లేకపోవడంతో యువతీయువకులు ఆవేదన చెందారు. దీనికి నిరసనగా ఎంఎల్‌ఎ గడ్డం వినోద్ ప్రసంగిస్తుండగా, యువతీయువకులు ప్రాంగణం నుంచి పెద్ద సంఖ్యలో నిష్క్రమించడం చర్చనీయాంశమైంది. ఉద్యోగాలు దొరుకుతాయని ఆశించి రాష్ట్రం నలుమూలల నుంచి తరలివచ్చిన నిరుద్యోగులకు సరైన ఇంటర్వ్యూలు నిర్వహించకపోవడం, కనీస అర్హతలకు తగిన ఉద్యోగాలు చూపకపోవడంతో చాలామంది నిరాశతో వెనుదిరిగారు. దీనికి తోడు, ఆహార, వసతి సౌకర్యాలు కూడా సరిగా లేకపోవడంతో వారు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. కేవలం ప్రచారం కోసమే ఇలాంటి మేళాలు నిర్వహిస్తున్నారని, నిరుద్యోగుల సమయాన్ని, డబ్బును వృథా చేస్తున్నారని స్థానికులు నిర్వాహకుల నిర్లక్ష్యాన్ని ప్రశ్నిస్తున్నారు. ప్రజాప్రతినిధి ప్రసంగిస్తున్న సమయంలోనే నిరుద్యోగులు వెళ్లిపోవడం ఈ మేళా నిర్వహణ వైఫల్యానికి అద్దం పడుతోంది.

## చికిత్స పొందుతూ యువకుడు మృతి



**ప్రజాపక్షం /దండేపల్లి :**దండేపల్లి మండలం గుడిరేవు గ్రామానికి చెందిన చీట్ల అన్వేష్ (22) అనే యువకుడు చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందినట్లు దండెపల్లి ఎస్ఐ తహసీనోద్దీన్ తెలిపారు. ఎస్ఐ, కుటుంబ సభ్యుల కథనం ప్రకారం, అన్వేష్ టూర్ వెళ్తానని తండ్రి రాజిరెడ్డిని డబ్బులు అడగా, తన వద్ద లేవని చెప్పడంతో మనస్థాపానికి గురయ్యాడు. ఈ నెల 11 న గ్రామ శివార్లలో గడ్డి మందు సేవించాడు. గ్రామస్థులు విషయం చెప్పడంతో చికిత్స నిమిత్తం లక్సెట్టిపేట ప్రభుత్వ అసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన చికిత్స కోసం కరీంనగర్ అక్కడి నుండి ఎల్లారెడ్డిపేటకు తరలించారు. అప్పటి నుండి చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచాడు. తండ్రి రాజిరెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వెల్లడించారు.

## పలు నిర్మాణాలకు శంకుస్థాపన



ప్రజాపక్షం/ తిర్యాణి/ రెబ్బెన :ఆసిఫాబాద్ ఎంఎల్ఎ కోవ లక్ష్మి నియోజకవర్గంలో పలు అభివృద్ధి నిర్మాణాలకు ఆదివారం శంకుస్థాపన చేశారు. ఆసిఫాబాద్ మండలంలోని జన్కాపూర్ వైఎస్ఆర్ కాలనీలో శ్రీ పోచమ్మ తల్లి గుడి నిర్మాణానికి, తిర్యాణి మండలం కన్నెపల్లి గ్రామం లో పెరుక సంఘం భవనము నిర్మాణానికి ఆమె భూమి పూజ చేసి కొబ్బరికాయ కొట్టారు. ఈ సందర్భంగా గుడి నిర్మాణం చేపట్టినందుకు ఎంఎల్ఎ లక్ష్మి కి జన్కపూర్ వైఎస్ఆర్ కాలనీ వాసులు శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మారుతీ, రాజేష్ కుమార్, గణేష్, వినోద్, నవీన్, కన్నెపల్లి పెరుక సంఘం జిల్లా అధ్యక్షులు ముత్యం రాజన్న, రాష్ట్ర నాయకులు చుంచు శ్రీనివాస్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు హనుమండ్ల జగదీష్, గ్రామ ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వైద్యానికి అత్యంత ప్రాధాన్యత




**ప్రజాపక్షం/ చెన్నూర్ :** ప్రకృతి వైద్యానికి ప్రాధాన్యత ఇవ్వడం కాలానుగుణమని పెద్దపల్లి ఎంపి వంశీ కృష్ణ అన్నారు. మంచిర్యాల జిల్లా చెన్నూర్ మండలంలోని శివలింగాపూర్ గ్రామంలో కొత్తగా ఏర్పాటు చేసిన సత్వ ప్రకృతి వైద్య ఆసుపత్రిని ఆదివారం ఎంపి వంశీ కృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి ఆధునిక కాలం లో ప్రజల జీవన విధానంలో మార్పు లు రావడంతో సహజ సిద్ధమైన జీవనం కనుమరుగై రసాయనాల వాడకం పెరిగిపోయిందని, దీని వల్ల అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని ఆందోళన వ్యక్తంచేశారు.ఇలాంటిపరిస్థితుల్లో చెన్నూర్‌లో ప్రకృతి వైద్య ఆసుపత్రి ఏర్పాటు ఆనందదాయకమని, ప్రజలు తిరిగి సహజ జీవన విధానాన్ని అలవాటు చేసుకోవడానికి ఇది దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రకృతి వైద్యం ద్వారానే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని,ప్రజలకు మేలు చేకూర్చాలని, మరింత అభివృద్ధి చెందాలనిఆకాంక్షించారు.కాంగ్రెస్‌నాయకులు, చెన్నూర్ ప్రాంతీయ ప్రతినిధులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఎంఎల్‌ఎపై దుష్ప్రచారం చేసేవారిని నమ్మొద్దు

### ఆర్‌టిఎ సభ్యులు అంకతి శ్రీనివాస్



**ప్రజాపక్షం / లక్షటిపెట్ :** కాంగ్రెస్ ప్రభుత్వం పేదలను ఆదుకునే ప్రభుత్వం అని మంచిర్యాల ఆర్‌టిఎ సభ్యులు అంకతి శ్రీనివాస్ అన్నారు. ఆదివారం పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మన ప్రభుత్వం పేదల పక్షపాతి అని, రాష్ట్రంలోనే అత్యధికంగా సిఎం రిలీఫ్ ఫండ్‌ను మంజూరు చేసిన ఘనత మంచిర్యాల ఎంఎల్ఎ ప్రేమ్‌సాగర్‌రావుకేదక్కుతుందని తెలిపారు. కొందరు ఎంఎల్‌ఎపై దుష్ప్రచారం చేస్తున్నారని ప్రజలు వాటిని నమ్మవద్దని కోరారు. త్వరలోనే ఎంఎల్ఎ పూర్తి ఆరోగ్యంతో మన ముందుకు వస్తారని అన్నారు. అనంతరం లబ్దిదారులకు సుమారు రూ. 56,97,500 విలువగల చెక్కులు పంపిణీ చేశారు. ఇప్పటివరకు రూ. 8,21,75,620 రూపాయలు సిఎం రిలీఫ్ ఫండ్ ద్వారా లబ్ధిదారులకు చేకూరిందని తెలియజేశారు. అగ్రికల్చర్ మార్కెట్ చెర్మెన్ ప్రేమ్ చంద్, వైస్ చెర్మెన్ ఆరిఫ్, లక్షటిపెట్ దండేపెల్లి కాంగ్రెస్ మండల అధ్యక్షులు పింగళి రమేష్, అక్కల వెంకన్న, పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు చింత అశోక్, అగ్రికల్చర్ మార్కెట్ డైరెక్టర్ రవీందర్ రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నలిమేల రాజు, కాంగ్రెస్ కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదం




**ప్రజాపక్షం / కాసిపేట్ :** కాసిపేట్ మండలంలోని ముత్యం పల్లి అంబేద్కర్ గ్రౌండ్‌లో జరిగిన కెఎంపిఎల్ మినీ సీజన్1 క్రికెట్ టోర్నమెంట్‌లో చెన్నై సూపర్ కింగ్స్ జట్టు విజేతగా నిలిచింది. హోరాహోరీగా జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో చెన్నై సూపర్ కింగ్స్, పల్లంగూడ టైటాన్స్ జట్టుపై 8 పరుగుల తేడాతో గెలుపొందింది. మొదట బ్యాటింగ్ చేసిన చెన్నై సూపర్ కింగ్స్ జట్టు నిర్ణీత 10 ఓవర్లలో 70 పరుగులు చేసింది. లక్ష్య ఛేదనలో పల్లంగూడ టైటాన్స్ జట్టు 62 పరుగులు మాత్రమే చేయగలిగింది. ఈ టోర్నమెంట్‌కు ముఖ్య అతిథులుగా పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ, బెల్లంపల్లి శాసనసభ్యులు వినోద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపి వంశీ కృష్ణ మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక దృఢత్వానికి చాలా ముఖ్యమని, విద్యార్థులు చదువుతో పాటు క్రీడలలో కూడా రాణించాలని సూచించారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి క్రీడలను అలవాటు చేసుకోవడం ద్వారా ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి దోహదపడతారని తెలిపారు. అనంతరం విజేతలకు, రన్నరప్‌లకు బహుమతులు అందజేశారు. మైదానం అభివృద్ధి పనుల కోసం తన నిధుల నుంచి రూ. 25 లక్షలు మంజూరు చేస్తున్నట్లు ఎంపి ప్రకటించారు. టోర్నమెంట్‌లో రాజ్ కుమార్ రాయల్స్, గోవా సూపర్ కింగ్స్, ఎస్ఆర్‌హెచ్ కాసిపెట్, దేవాపూర్ చార్జెస్, గోవా సూపర్ కింగ్స్ కాసిపెట్, ఎస్‌పిటి, పల్లంగూడ టైటాన్స్, చెన్నై సూపర్ కింగ్స్, కాసిపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రత్నం ప్రదీప్, మైదం రమేష్, అప్పల భాస్కర్, నస్పూరి నర్సింగ్, ముత్తురు సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లి విద్యార్థులకు ప్రతిభా అవార్డులు




**ప్రజాపక్షం / బెల్లంపల్లి :** తెలంగాణ విప్ర ఫౌండేషన్ జోన్ 16 ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రతిభా అవార్డుల ప్రదానోత్సవంలో బెల్లంపల్లికి చెందిన విద్యార్థులు సన్మానం అందుకున్నారు. హైదరాబాద్ లక్డీకాపూల్ లోని కెఎల్ఎన్ ప్రసాద్ ఆడిటోరియంలో ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో ఇంటర్మీడియట్, డిగ్రీ, డిప్లొమా, బి.టెక్ విభాగాల్లో 90 శాతం కంటే ఎక్కువ మార్కులు లేదా జిపిఎతో ఉత్తీర్ణులైన విద్యార్థులకు ఈ అవార్డులు అందజేశారు. ఇందులో మంచిర్యాల జిల్లా బెల్లంపల్లికి చెందిన విద్యార్థులు ప్రతిభా అవార్డులను అందుకున్నారు. బిటెక్ మొదటి సంవత్సరంలో 9.88 జిపిఎతో ఉత్తీర్ణులైన వశిష్ట్ పాండే, తెలంగాణా సోషల్ వెల్ఫేర్ జూనియర్ కళాశాల, షేక్ పేట్ సిఒఇ నుండి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో 99 శాతం మార్కులతో ఉత్తీర్ణులైన ప్రథమ్ పాండే, ఇంటర్మీడియట్‌లో 90 శాతం జిపిఎతో ఉత్తీర్ణులైన ఛవి శర్మలను కండువా కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో జోన్ 16 విప్ర ఫౌండేషన్ అధ్యక్షుడు హరికిషన్ ఓజా, మంత్రి రామ్‌దేవ్ నాగ్లా, కోఆర్డినేటర్ ఆనంద్ శర్మ ఇతర సభ్యులు పాల్గొన్నారు.

## మోదీ మన్ కీ బాత్ వీక్షణ



**ప్రజాపక్షం/కాగజ్ నగర్ :** కాగజ్‌నగర్ పట్టణంలోని కిమ్స్ ఆసుపత్రిలో భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ 127వ మన్ కీ బాత్ కార్యక్రమాన్ని ఆదివారం బిజెపి జిల్లా నాయకులు డా. కొత్తపల్లి శ్రీనివాస్ కార్యకర్తలతో కలిసి వీక్షించారు. బిజెపి నాయకులు డా. కొత్తపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రధాన మంత్రి ప్రతి నెల చివరి ఆదివారం దేశ ప్రజలతో మన్ కీ బాత్ కార్యక్రమం ద్వారా నేరుగా మాట్లాడుతూ దేశాభివృద్ధి, ప్రజా సంక్షేమం, సామాజిక అంశాలపై విలువైన సూచనలు అందిస్తారని పేర్కొన్నారు. అరుణ్ లోయ, చేరాల శ్రీనివాస్, ప్రశాంత్, పరశురాం, కృష్ణ స్వామి, రాజు తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

## దండేపల్లిలో..

**ప్రజాపక్షం/దండేపల్లి :**దండేపల్లి మండలం మ్యాదరిపేట్ గ్రామంలోని భారత తీర్థ ఫంక్షన్ హాల్లో భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మన్ కి బాత్ కార్యక్రమాన్ని సిర్పూర్ శాసన సభ్యులు డా. పాల్వాయి హరీష్ బాబు రైతులతో కలిసి వీక్షించారు. ఈ సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మన్ కీ బాత్‌లో కొమురం భీంను గుర్తు చేసుకున్నారు. 20వ శతాబ్దం తొలినాళ్లలో స్వాతంత్ర్యం ఒక కళలా ఉండేదన్నారు. బ్రిటీష్ వారి దోపిడీకి అంతు లేకుండా ఉండేదని, 20 ఏళ్ల వయసులోనే కొమురం భీం ఉద్యమించారని ప్రధాని కొనియాడారు. నిజాం పోలీస్ అధికారిని కొమురం భీం హతమార్చారని, పోలీసులకు చిక్కకుండా తప్పించుకోగలిగారని ఆయన పేర్కొన్నారు. ఆదివాసీల మనసుల్లో కొమురం భీం సుస్థిర స్థానం సంపాదించారని ప్రధాని మోదీ అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు వెరబెల్లి రఘునాథ్, మంచిర్యాల జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్, నిర్మల్ జిల్లా అధ్యక్షులు రితేష్ రాథోడ్, ప్రధాన కార్యదర్శి దుర్గం అశోక్ తదితరులు పాల్గొన్నారు.



# గ్రూప్ 1,2 సాధించిన పద్మశాలి యువతకు అభినందన

**ప్రజాపక్షం/హనుమకొండ :** పద్మశాలి ఉద్యోగుల సంఘం, తెలంగాణ జర్నలిస్టుల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా ప్రజా పరిషత్తులో ఇటీవల వెలువడిన తెలంగాణ గ్రూప్ 1,2 ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఉద్యోగాలు సాధించిన పద్మశాలి యువతి యువకులకు ఆత్మీయ అభినందన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు కోడం రవి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రిటైర్డ్ ఐఏఎస్ మాజీ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ చిట్ల పార్థసారధి, ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ కార్యక్రమంలో సుమారు 20 మంది గ్రూప్ 1, గ్రూప్ 2 పద్మశాలి కుల బాంధవ విజేతలు హాజరైనారు.ముఖ్యఅతిథిగా హాజరైన చిట్ల పార్థసారథి మాట్లాడుతూ గ్రూప్స్ సాధించడం ఒక కలని లక్షలాది మంది కలలను తీవ్రమైన పోటీలో ఒత్తిడిని ఎదుర్కొని విజయం సాధించినందుకు గ్రూప్ 1, 2 విజేతలను అభినందించారు. భవిష్యత్తులో ఉద్యోగ జీవితంలో వారు అనుసరించాల్సిన విధానాన్ని వివిధ సూచనలతో సందేశం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రూప్ 1 లో రాష్ట్రస్థాయిలో ఉత్తమ ర్యాంకు సాధించిన తౌటమ్ రోహిత్, డిప్యూటీ కలెక్టర్, కుడికాల భవ్య డిప్యూటీ కలెక్టర్, మంద అపూర్వ డిప్యూటీ కలెక్టర్, మార్తా సూర్యతేజ డిఎస్పి, సుద్దాల రోహిత్ రాజ్ సిటిఓ, గడ్డం నాగవైష్ణవి ఆడిట్ ఆఫీసర్, వలుసా శ్రేయాంత్ ఎంపీడీవో, చిలువేరు వరుణ్ కుమార్ ఎంపీడీవో, గ్రూప్ 2 విజేతలైన ఎర్రం భార్గవ్ డిప్యూటీ తాసిల్దార్, తౌటం అరుణ్ కుమార్ ఏఎస్ఓ, చెన్న ప్రణీత్ కుమార్ ఏఎస్ఓ, గోక రాజశేఖర్ ఏసిటిఓ, భోగా సతీష్ ఏడి హ్యాండ్లూమ్స్, దేవసాని వెంకటేష్ జిల్లా ప్రొహిబిషన్ ఆఫీసర్, దీకొండ అనూష ఏడి హ్యాండ్లూమ్స్, దిద్ది ప్రశాంత్ ఏఎస్ డబ్ల్యూఓ, దిడ్డి క్రాంతి ఈ కార్యక్రమంలో సన్మానం స్వీకరించారు. వీరంతా తమ అనుభవాలను కష్ట నష్టాలను సభ ముందు ఉంచారు. సభాధ్యక్షులు మాట్లాడుతూ గ్రూప్ 1,2 సాధకులలో కడుపేదరికం నుండి వచ్చిన వారు వివిధ ఉద్యోగాలు సైతం పొంది గ్రూప్ 1,2 సాధించడం పద్మశాలి కులానికి, వంశానికి గర్వకారణంగా చెప్పారు. రాష్ట్ర అధ్యక్షులు ఈగ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం గత పది సంవత్సరాల నుండి చేస్తున్న వివిధ సామాజిక సేవా కార్యక్రమాలను వివరించినారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పద్మశాలి జర్నలిస్టుల సంఘం అధ్యక్షుడు, గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు మాట్లాడుతూ గ్రూప్ 1,2 ద్వారా ఉద్యోగాలు సాధించిన పద్మశాలి యువతి యువకులకు ఎలాంటి అవకతవకలకు, అక్రమాలకు పాల్పడకుండా సేవా భావంతో తమ యొక్క విధులు నిర్వర్తించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇతర పద్మశాలి కుల పెద్దలు గ్రూప్ 1,2 విజేతల తల్లిదండ్రులు, బంధువులు, కమలాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఝాన్సీ, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వలస సుదీర్, పద్మశాలి జర్నలిస్టుల సంఘం కార్యదర్శి వల్లాల వెంకటరమణ, కోశాధికారి వేముల సదానందం, ఉపాధ్యక్షులు గడ్డం కేశవ మూర్తి,పద్మశాలి ఉద్యోగుల సంఘం నాయకులు పిట్ట ఉమాదేవి, కుసుమ సత్యనారాయణ, కూచన రాజు, కొండబత్తుల రాజమౌళి, చిందం లింగమూర్తి, కొండ శ్రీనివాస్, మాచర్ల శివప్రసాద్, గుర్రపు రాజమౌళి, బూర తిరుపతయ్య, దేవులపల్లి సాయిరాజ్, నల్ల మాధవి, ఆడెపు నాగరాజు, కందగట్ల ప్రసాద్, బింగి సురేష్, గొట్టిముక్కల సదానందం, సిరిపురం శేఖర్, కుడికాల సత్యనారాయణ, సాదుల విజయ్, మాచర్ల శివప్రసాద్ ఈ కార్యక్రమంలో పద్మశాలి కుల బాంధవులు పద్మశాలి ప్రముఖులు వివిధ వర్గాల నాయకులు సుమారు 300 మంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించినందుకు పద్మశాలి ఉద్యోగుల సంఘం పద్మశాలి జర్నలిస్టుల సంఘం పలువురు అభినందనలు తెలియజేశారు. సన్మానం పొందిన గ్రూప్ 1,2 విజేతలు సమావేశ నిర్వాహకులను ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమం లో పద్మశాలి ఉద్యోగుల సంఘం పక్షాన పద్మశాలి పేద విద్యార్థులు అయిన గాదాసు కార్తీక్ రూ.20000లు మరియు గోవిందుల పూజిత కు రూ.10000లు వారి చదువుకు ఆర్థిక సహాయం అందించారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎంపి కావ్య



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** వరంగల్ ఉర్సుగుట్ట, ఆకుతోట కన్వెన్షన్ లో జరిగిన పోషాల లీలాదేవి రాజ్ కుమార్ కుమార్తె వివాహానికి హాజరై నూతన వధూవరులకు పుష్పగుచ్చం అందజేసి ఆశీర్వదించారు.మడికొండ ధర్మసాగర్ రోడ్డులోని ఏ కన్వెన్షన్ లో జరిగిన స్టేషన్ ఘనపూర్ మండలం కొత్తపల్లి గ్రామ మాజీ సర్పంచ్ కీసర ముత్యం రెడ్డి కుమార్తె వివాహ మహోత్సవానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.అనంతరం హన్మకొండ నయీంనగర్ లోని శ్రీరస్తు కన్వెన్షన్ లో జరిగిన శాసనసభ్యులు కడియం శ్రీహరి వ్యక్తిగత సహాయకులు ముక్క రాకేష్ కుమార్తె ముక్క శ్రీకరి నూతన వస్త్ర ఫలపుష్పాలాంకరణ కార్యక్రమానికి హాజరై చిన్నారి శ్రీకరిని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమాలలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**ప్రజాపక్షం/హనుమకొండటౌన్ :** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి వారికి అర్థమయ్యే రీతిలో వివరించాలని కాంగ్రెస్ సేవాదళ్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు బొచ్చు చందర్ పిలుపునిచ్చారు. ప్రతి నెలా చివరి ఆదివారం ఆవిష్కరించే కాంగ్రెస్ సేవాదళ్ జెండా పండుగను హనుమకొండ లో ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండాను జిల్లా అధ్యక్షులు బొచ్చు చందర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా బొచ్చు చందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ స్థానిక సంస్థల ఎన్నికలలో జెడ్పిటిసి, ఎంపీటీసీ, సర్పంచ్ ఎన్నికల్లో ప్రతి ఒక్కరు ముందుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో సేవాదళ్ జిల్లా ఉపాధ్యక్షులు సముద్రాల సోమయ్య, రాష్ట్ర సేవాదళ్ ఇన్ స్పెక్టర్ పల్లపు యాదగిరి, జిల్లా ఉపాధ్యక్షులు గోవిందు మహానామ, జిల్లెల్ల కృష్ణమూర్తి, జిల్లా జనరల్ సెక్రెటరీ తాటికొండ ప్రసాద్,పశ్చిమ నియోజకవర్గ అధ్యక్షులు రాజు, భరత్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## నేడే మద్యం దుకాణాలకు డ్రా

**ప్రజాపక్షం/ నర్సంపేట :** నర్సంపేట డివిజన్ పరిధిలోని ఉన్న ఏ4మద్యం దుకాణాల ఎంపిక కోసం నేడు (సోమవారం) వరంగల్ ఉర్సుగుట్ట దగ్గర గల నాని గార్డెన్స్ ఉదయం 11 గంటలకు వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆధ్వర్యంలో లాటరీ తీయనున్నట్లు నర్సంపేట ఎక్సైజ్ సీఐ నరేష్ రెడ్డి ఒక ప్రకటన ద్వారా తెలిపారు. కావున దరఖాస్తుదారులు ఉదయం 9 గంటల లోపు ఎంట్రీ పాస్ తో హాజరు కావాలని ఆయన కోరారు.

## 30న రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయాలి

**ప్రజాపక్షం/ములుగు:**ఈ నెల 30వ తేదీన ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించే తెలంగాణ రాష్ట్ర వ్యాప్త విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ ములుగు జిల్లా కేంద్రం ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో టౌన్ ముఖ్య కార్యకర్తల సమావేశం సాయి చరణ్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కోగిల బాలు హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యార్థులకు దొంగ హామీలు ఇచ్చి గద్దెనెక్కారన్నారు. గత మూడు సంవత్సరాల నుండి తెలంగాణ రాష్ట్రంలో 8,150 కోట్ల దాకా స్కాలర్‌షిప్స్, ఫీజు రియాంబర్స్‌మెంట్ పెండింగ్‌లో ఉందన్నారు. ప్రభుత్వ, ప్రయివేట్ కళాశాలలో చదివే విద్యార్థులకు సర్టిఫికేట్స్ తీసుకుందామంటే ప్రభుత్వం నుండి డబ్బులు రాలేదని విద్యాసంస్థల యాజమాన్యాలు సర్టిఫికేట్స్ ఇవ్వడం లేదన్నారు. గత నెల రోజుల క్రితం తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రయివేట్ డిగ్రీ కళాశాలలో, పిజి కళాశాలలు ఇంజనీరింగ్ కళాశాలలు రాష్ట్రంలో బంద్‌కు పిలుపునిస్తే రాష్ట్ర ప్రభుత్వం ఆరితో చర్చలు జరిపి 1200 కోట్ల రూపాయలను రెండు దఫాలుగా విడుదల చేస్తామని చెప్పి ఒక్క రూపాయలు కూడా విడుదల చేయకుండా మోసం చేసిందన్నారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పేద విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతుందన్నారు. రాష్ట్రంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న విద్యారంగ సమస్యలపై అలాగే పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్స్‌ను, ఫీజు రియాంబర్స్‌మెంట్‌ను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 30వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ప్రయివేట్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు, పిజి కళాశాలలు, ఇంజనీరింగ్ . ఈ బంద్‌లో విద్యార్థులు, మేధావులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రణధీర్, సాయి, తదితరులు పాల్గొన్నారు.

## తుడుందెబ్బ గొంతుక అరుణ్ కుమార్‌ను నిర్బంధించడం అన్యాయం



**ప్రజాపక్షం/ములుగు:**తుడుందెబ్బ గొంతుక అరుణ్ కుమార్‌ను అక్రమంగా నిర్బందించడం అన్యాయమని తుడుందెబ్బ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు ఆగబోయిన రవి అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ ఆదివాసీ హక్కులు చట్టాలను అమలు చేయకుండా ఆదివాసేతరులు ఆదివాసీల రిజర్వేషన్‌లను అక్రమంగా అనుభవిస్తుంటే నియంత్రణ చేయాల్సిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, ఆదివాసీలకు జరుగుతున్న అన్యాయంను వ్యతిరేకిస్తూ ప్రజా పోరాటాలు చేస్తున్న ఆదివాసీ తుడుం దెబ్బ నాయకులను హౌస్ అరెస్టు చేసి నిర్బంధించి దోపిడి, వలసవాదులకు కొమ్ము కాయడం సిగ్గు చేటని ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ తీవ్రంగా ఆరోపిస్తుంది. ఆదివారం మహబూబాబాద్‌లో జరుప తలపెట్టిన ఆదివాసీ నిరుద్యోగుల కవాత్‌ను విజయవంతం కాకుండా పోలీస్‌లతో ఎన్ని అడ్డంకులు సృష్టించిన జాతి ప్రయోజనం కోసం తన గళం ద్వారా ఆదివాసులను ఐక్యం చేసి ప్రజా పోరాటంకు కదిలివస్తున్న ఆదివాసీల గోడును యావత్ బాహ్య ప్రపంచంకు వినిపిస్తున్న తుడుందెబ్బ గొంతుక మైపతి అరుణ్ కుమార్‌ను ప్రజా పోరాటంలో పాల్గొనకుండా ఆంక్షలు విధించడం, ఆరుణ్ కుమార్ లాంటి వారిని అణిచివేయడం కోసం హౌస్ అరెస్టులు చేసినా ఆదివాసులు భయపడే వారు కాదని, అందుకే యువత పెద్దయెత్తున మహబూబాబాద్‌లో జరిగే కార్యక్రమాన్ని విజయవంతంగా ఆకాంక్షించి ఆదివాసుల పోరాటం కొనసాగాలని ఆదివాసీ యువత తమ జాతి ప్రయోజనాల కోసం ఆదివాసీ నిరుద్యోగ యువత భవిష్యత్ కోసం వందలాదిగా తరలివెళ్ళి తమ నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయడం ఆదివాసీల పోరాట పటిమకు నిదర్శనమని, ఇకనైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసీ నాయకులను నిర్బంధించడం, అరెస్టు చేయడం మానుకొని అక్రమంగా ఎస్‌టిలలో చలామణి అవుతున్న లంబాడిలను ఎస్‌టి జాబితా నుండి తొలగించి ఆదివాసీలకు అందాల్సిన రిజర్వేషన్ ఫలాలను అందించే దిశగా ఆలోచన చేయాలని, అదేవిధంగా ఆదివాసీల నష్టపోతున్న తీరును గమనించి కమిషన్ వేసి ఆదివాసీల డిమాండ్‌లను నెరవేర్చాలని లేని పక్షంలో ఆదివాసీ ప్రజా పోరాటాలను ఉధృతం చేస్తామని ఇందు కోసం చట్టసభల్లో ఉండబడిన ఆదివాసీ ప్రజా ప్రతినిధులు ఆదిమ తెగలకు జరుగుతున్న అన్యాయంను ఏకమై ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని, లేని పక్షంలో మీ యొక్క క్యాంప్ కార్యాలయాలు, గృహ సముదాయాలను ముట్టడిస్తామని హెచ్చరించారు.

# జిఎస్‌టి మార్పులు అన్ని వర్గాల్లో సంతోషాన్ని నింపాయి

**ప్రజాపక్షం/నర్సంపేట:** జిఎస్‌టి మార్పులు అన్ని వర్గాల్లో సంతోషాన్ని నింపాయని భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణాప్రతాప్‌రెడ్డి అన్నారు. ఆదివారం మన్ కీ బాత్ 127వ ఎపిసోడ్ వీక్షించిన వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి, మన్ కి బాత్ కన్వీనర్ కాసుల నాగేంద్రబాబు ఆధ్వర్యంలో 167వ బూత్ లో దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ మాట్లాడే కార్యక్రమాన్ని వీక్షించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మన్ కీ బాత్ భారత ప్రధాని నరేంద్ర మోదీ రేడియో ద్వారా ప్రసంగించే వార్షిక ప్రసంగ కార్యక్రమంలో ప్రధాని నేరుగా తన ఆలోచనలు, అభిప్రాయాలు, విశేషాలను ప్రజలతో పంచుకుంటారు. 2014లో ప్రారంభమైన ఈ కార్యక్రమం ప్రతి నెల ఆఖరి ఆదివారం ప్రసారమవుతుందని, ఇందులో భాగంగా 127 వ ఎపిసోడ్ ప్రసారం అయిందన్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్, ప్రధాన కార్యదర్శి కందికొండ శ్రీనివాస్, సీనియర్ నాయకులు కూనమల్ల పృథ్వీరాజ్, వనపర్తి మల్లయ్య, యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్, యువ మోర్చా నియోజకవర్గ కన్వీనర్ మాజీ జూలూరి మనీష్ గౌడ్, యువ మోర్చా నాయకులు ఎర్ర రాజు ఎస్టి మోర్చా నాయకులు బానోత్ రాజేందర్, అబ్బర బోయిన రాజు,పట్టణ కార్యదర్శి విక్రమ్, యువ మోర్చా నాయకులు తప్పెట్ల సతీష్, కోరే కోటేష్,దార శ్రీకాంత్,దారఅరుణ్, తదితరులున్నారు.



# నవంబర్ 1న చలో హైదరాబాద్ ఆత్మగౌరవ ర్యాలి

## ఎంఎస్‌పి ములుగు జిల్లా కార్యదర్శి కాడపాక శ్యామ్ మాదిగ



**ప్రజాపక్షం/ములుగు:** వెంకటాపూర్ మండల కేంద్రం లోని గ్రామ పంచాయతీ ఆవరణలో నవంబర్ 1న ఛలో హైదరాబాద్‌ను విజయవంతం చేయడం కోసం ఎంఆర్‌పిఎస్ ఎంఎస్‌పి వెంకటాపూర్ మండల నాయకులతో సమావేశం జరుగగా ఎంఎస్‌పి ములుగు జిల్లా కార్యదర్శి కాడపాక శ్యామ్ మాదిగ మాట్లాడుతూ సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్, బిఆర్ గవాయ్ మీద జరిగిన దాడి భారత రాజ్యాంగంపై జరిగిన దాడిగా భావించి ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు నవంబర్ 1న తలపెట్టిన ఛలో హైదరాబాద్ దళితుల ఆత్మగౌరవ ర్యాలీ విజయవంతం చేయడానికి వెంకటాపూర్ మండలం ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి నాయకులు కార్యకర్తలు ప్రతి గ్రామం నుండి వాహనాలతో పెద్దయెత్తున జన సమీకరణతో తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మారేపల్లి రాజు, చొప్పదండి కిరణ్ , చంటి సతీష్, మారేపెల్లి మాస్, కుమార్ నరసయ్య, రాజేష్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## పత్తి రైతుల సంఘం రాష్ట్ర కో కన్వీనర్‌గా చింతల ఆర్కే

**ప్రజాపక్షం/చిట్యాల:** తెలంగాణ పత్తి రైతుల సంఘం రాష్ట్ర కో కన్వీనర్ గా మండలంలోని కైలాపూర్ గ్రామానికి చెందిన చింతల రజనీ కాంత్ ను నియమించినట్లు రాష్ట్ర సంఘం కన్వీనర్ పుచ్చకాయల కృష్ణారెడ్డి తెలిపరని ఆర్కె అన్నారు. రైతు సమస్యలను వెలుగులోకి తీసుకువస్తూ, రైతు వ్యతిరేక విధానాలను ఖండిస్తున్నందుకుగాను ఈనెల 25న జనగామలో జరిగిన తెలంగాణ రాష్ట్ర పత్తి రైతులు, ప్రతినిధుల సదస్సులో సంఘం రాష్ట్ర కో కన్వీనర్ గా ప్రకటించినట్లు కృష్ణారెడ్డి తెలిపరన్నారు. రజినీకాంత్ మాట్లాడుతు తన పైన నమ్మకంతో సంఘంలో రాష్ట్రస్థాయిలో కన్వీనర్ గా ప్రకటించడం, ప్రతినిధులు మోధ శోభన్, మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## చిట్యాలలో ప్రారంభం కానున్న సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రం



**ప్రజాపక్షం/చిట్యాల:** చిట్యాల మండలం లోని శాంతినగర్ శివారులో గల ఆంజనేయ ఆగ్రో ఇండస్ట్రీస్ కాటన్ మిల్లు లో సీసీఐ కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ఏఎంసీ చైర్ పర్సన్ గుమ్మడి శ్రీదేవి తెలిపారు. గుమ్మడి శ్రీదేవి మాట్లాడుతూ, సోమవారం ఉదయం 9 గంటలకు కాటన్ కార్పొరేషన్ ఇండియా సిసిఐ అధికారుల అధ్వర్యంలో పత్తి కొనుగోలు సెంటర్ ను మండలం లోని శాంతినగర్ శివారులో భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు ముఖ్యఅతిథిగా హాజరై సిసిఐ పత్తి కొనుగోలు సెంటర్ ను ప్రారంభించనునట్లు తెలిపారు.

## ఐక్యత పరుపతి సంఘం అధ్యక్షుడిగా రాజు

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్:** జివీఎస్ ఆర్ కాలనీ గుండ్ల సింగారం సంబంధించిన ఐక్యత పరుపతి సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకోవడం జరిగింది. ఈ ఐక్యత పరపతి సంఘం నూతన అధ్యక్షునిగా కుక్కల రాజు మాట్లాడుతూ తనకు ముఖ్యమైన బాధ్యత ఇచ్చిన కాలనీవాసులకు, కమిటీ సభ్యులకు ధన్యవాదములు తెలుపుతూ తకు ముందు ఉన్న బాధ్యత కాలనీ అభివృద్ధి పనులతో పాటు కాలనీ,సమస్యల పైన నిరంతరం పోరాడుతానని చెప్పారు.

## కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌ను గెలిపించాలి

### పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి



**ప్రజాపక్షం/దేవరుప్పుల:** జూబ్లిహిల్స్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌ను గెలిపించాలని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి పిలుపునిచ్చారు. జూబ్లిహిల్స్ నియోజకవర్గంలోని బోరబండ డివిజన్‌లో నిర్వహించిన పాలమూరు నివాసుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కోరుతూ మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి హాజరై మాట్లాడుతూ పాలమూరు ప్రాంతానికి చెందిన ప్రజలు ఎల్లపుడు కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచారన్నారు. అదే ఉత్సాహాన్ని ఎన్నికలలో చూపి కాంగ్రెస్ జెండా ఎగరేసేలా విజయదుందుబి మోగించాలన్నారు. ఈ సమ్మేళనంలో కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, యువజన నాయకులు పాల్గొన్నారు.

## వికలాంగుల కాలనీకి మౌలిక సదుపాయాలు కల్పించాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు రాపర్తి సోమయ్య



**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** వికలాంగుల కాలనీకి కనీస సౌకర్యాలు కల్పించాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రాపర్తి సోమయ్య అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని గుడిసెల కాలనీలో సీపీఎం గుడిసెల శాఖ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటుచేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికలాంగుల కాలనీలో ప్రధాన సమస్యలు మిషన్ భగీరథ ద్వారా మంచినీటి సౌకర్యం అందించాలన్నారు. అంతర్గత రోడ్ల నిర్మాణం చేయాలని, నీటి సౌకర్యం, అంతర్గత రోడ్లు, అనేక సంవత్సరాలుగా వికలాంగులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని వారి సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కమిటి సభ్యులు కాట సుధాకర్, శాఖ కార్యదర్శి రేణుక, కొమురయ్య, కమిటీ సభ్యులు ముత్యాల కోమల, రజిత, స్వామి, లక్ష్మి నారాయణ, అనిత, రహిత, తదితరులు పాల్గొన్నారు.

## మన్నా చర్చిలో మౌలిక వసతుల కల్పనకు విరాళం



**ప్రజాపక్షం/రాయపర్తి:** మండల కేంద్రంలోని మన్నా చర్చిలో మౌళిక వసతుల కల్పనకు ఆదివారం ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఛైర్మన్, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి రూ. 50 వేలు చర్చి పాస్టర్ నెల్సన్‌కు విరాళంగా అందచేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌రెడ్డికి పాస్టర్ నెల్సన్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు లేతాకుల రంగారెడిడ, ఫౌండేషన్ ప్రతినిధి లేతాకుల మధూకర్‌రెడ్డి, గజవెల్లి ప్రసాద్, ఎండీ యూసుఫ్, మాజీ సర్పంచ్ గారె నర్సయ్య, గ్రామాధ్యక్షుడు ముద్రబోయిన సుధాకర్, గ్రామ ప్రధాన కార్యదర్శి చందురాం, మండల నాయకులు ఎండీ అక్బర్, ఎనగందుల యాదగిరి, పోగులకొండ వేణు, కోల సంపత్, సంకినేని ఎల్లస్వామి, ఉబ్బని సింహాద్రి, చిలువేరు సాయిగౌడ్, జీవన్, మైస వెంకటేశం, చందు లక్ష్మ ణ్, పిరని రవీందర్, ఎండీ యాకూబ్, ఐత జంపి, గుండె రాకేష్ పాల్గొన్నారు.

## తెట్టెకుంట తండావాసులకు డీజే బాక్స్ అందజేత

**ప్రజా పక్షం/రాయపర్తి:** మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆదేశాల మేరకు మండలంలోని తెట్టెకుంట తండా వాసులకు ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఛైర్మన్, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి డీజే బాక్స్‌ను అందచేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, మాజీ సర్పంచ్ గజవెల్లి అనంతప్రసాద్, లేతాకుల రంగారెడ్డి, ఫౌండేషన్ ప్రతినిధి లేతాకుల మధూకర్‌రెడ్డి, వశపాక కుమారస్వామి, మైబురెడ్డి, కోల సంపత్, సంకినేని ఎల్లస్వామి, చందురాం, ఉబ్బని సింహాద్రి, చిలువేరు సాయిగౌడ్, గజవెల్లి రాజు, చందు లక్ష్మ ణ్, ఎండీ యాకూబ్, వశపాక విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులకు ఎమ్మెల్యే ఆశీర్వాదం



**ప్రజాపక్షం/ తొర్రూరు :** పట్టణ కేంద్రానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త బొమ్మనబోయిన రాజేశ్ యాదవ్ కుమారుడి వివాహ వేడుకను ఘనంగా నిర్వహించగా ఈ వేడుకలో పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. పట్టణ కేంద్రానికి చెందిన బొమ్మనబోయిన రాజేందర్ కుమారుడు రాజేశ్, భూసాని ఉప్పలయ్య కుమార్తె వేదాన్ని నూతన వధూవరులను ఆశీర్వదించి వధూవరులకు పట్టు వస్త్రాలను అందజేశారు. ఈ వివాహ వేడుకలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, పలువురు వ్యాపారవేత్తలు, రాజకీయ నాయకులు, బంధువులు, స్నేహితులు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన దంపతులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** మండలంలోని అశ్వరావుపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నామాల బుచ్చయ్య కుమారుని వివాహం ఆదివారం జనగామ జిల్లా కేంద్రంలోని మాంగళ్య కన్వెన్షన్ హాల్‌లో జరుగగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి విచ్చేసి నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్ చందర్‌రెడ్డి, లింగాల ఘనపూర్ మాజీ జెడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు నరేందర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోళ్ల రవిగౌడ్, మార్కెట్ డైరక్టర్ సిద్దయ్య, కాంగ్రెస్ నాయకులు మల్లేష్, శ్రవణ్ కుమార్, సురేందర్ రెడ్డి, అంజిరెడ్డి, నగేష్, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఒంటరి మహిళ ఇంట్లో చోరీ

**ప్రజాపక్షం/ కేసముద్రం:** తాళ్లపూసపల్లి గ్రామంలో శనివారం రాత్రి ఒంటరి మహిళ ఇంట్లో చోరి జరిగిన ఘటన చోటు చేసుకుంది. కేసముద్రం ఎస్ఐ క్రాంతి కుమార్ తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన ఒంటరి మహిళ పాతూరి అనసూర్య ఇంట్లో నుండి గుర్తుతెలియని దొంగలు 5.6 తులాల బంగారు ఆభరణాలు, 17 తులాల వెండి పట్టీలు దొంగిలించారని, కూలి పని చేసుకుంటూ కూడబెట్టిన సొమ్ము అపహరణకు గురైందని బాధితురాలు ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్ఐ తెలిపారు

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**ప్రజాపక్షం/జనగామ:** పట్టణంలోని ప్రెస్టన్ స్కూల్‌లో 1999 2000 బ్యాచ్ ఎస్ఎస్‌సీ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం పట్టణంలోని కెమిస్ట్ భవన్‌లో కేక్ కట్‌చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు స్కూల్‌ని సందర్శించి తమ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుని ఎంతో సంతోషించారు. ఆనాటి గురువులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. తాము చదువుకున్న పాఠశాలకు, ఉపాధ్యాయులకు తమ వంతుగా సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.